కథ

''రండి. ప్లీజ్...కమ్...'' అంటూ గుమ్మం బయట ెలబడి వున్న అతిథుల్ని సాదరంగా ఆహ్వానించాను. రమ, విజయ ుకాంత్ ఇంట్లోకి అడుగుపెట్టారు.

''కూర్చోండి'' సోఫా వైపు చ ాపించాను.

దంపతులిద్దరూ సోఫాలో కూ ర్చున్నారు.

డిగ్రీ చదివేటప్పుడు రమ నా క్లాస్‌మేట్. నాకు మంచి స్నేహితురాలు. కాలేజి వి చిపెట్టేసిన పద మూడేళ్ళ తర్వాత, మొన్నొక రో ా కోటీలో కని పించింది. తనూ హైదరాబాద్‌లో ఉంటున్నట్టు చెప్పింది. ఇంటి అడ్రెస్ చెప్పి 'మీ ఆయన్ను తీసు కొని ఒకసారి ఇంటికి రా' అన్నాను.

''మీ వారేరీ?'' అడిగింది రమ

టీపాయ్ మీది ఏదో మ్యా జైన్ అందుకు

# వైటల్ పేపర్స్

న్నాడు రమ భర్త విజయకాంత్.

''లేరు. వైజాగ్ వెళ్ళారు ప ఏద. రేపొచ్చే స్తారు'' చెప్పాను. సరిగ్గా అప్పుడే ఇ ట్లోకి వచ్చింది పన్నెండేళ్ళ నా కూతురు! లోపల ెరో అతిథులు న్నారని గ్రహించి, మెల్లగా నా దగ్గరక ్చింది.

''కంప్యూటర్ క్లాసైపోయింద '' అడిగాను దాని చేయి పట్టుకుని.

''ఊఁ'' అంది నా కూతురు.

''మీ అమ్మాయా?'' అడిగిం ి రమ.

''అవును''

''ఏం పేరు?''

''కావ్య. స్కూలయ్యాక ఒక ట కంప్యూ టర్ క్లాస్‌కి వెళ్తోంది ఏదో ఇన్‌స్టిటూ ట్‌కి''

''అన్నీ నీ పోలికలే వచ్చాయి మ నసా. అచ్చం నీలానే వుంది!'' కావ్య ముఖం కే పట్టిపట్టి చూస్తూ చెప్పింది రమ.

స్నేహితురాలు వ్యాఖ్యానం వినగా చటుక్కున నా కళ్ళల్లోకి చూసింది కావ్య. నే ా దానివైపే చూస్తున్నాను. మా ఇద్దరి మనసు ిూ ఏవేవో భావతరంగాలు.

'అన్నీ నీ పోలికలే వచ్చాయి మ నసా అచ్చం నీలానే వుంది'

నా మనసులో, నా కూతురి మన ులో కదలా డుతున్న భావస్రవంతి రమకు తెలీద

''ఊఁ... చెప్పు, ఏం తీసుకుంట రు. కాఫీనా, కూల్‌డ్రింకా? జ్యూసా?'' అడిగాన మామూ లుగా.

★★★

ఒకరోజు రాత్రి, పది గంటలప్పుడ -

టే ల్ దగ్గర కూర్చుని సీరియస్‌గా ఏదో రాసు కుంట న్నాను నేను.

'' ంటి మమ్మీ కథా?'' అనడిగింది నా కూతురు నా దగ్గరకు వచ్చి. రాస్తున్న వాక్యాన్ని ఆపి, క వ్యవైపు చూసి ''అవునమ్మా'' అన్నాను.

'' ే అయితే, రాసుకో. నేను పడుకుంటాను వెళ్ళి'' ంది కావ్య నన్ను డిస్టర్బ్ చేయకూడదని.

పద హేను రోజుల క్రితం ఒక వారపత్రిక ఎడి టర్ నా ఫోన్ చేసి, ''అడాప్షన్-వీక్' సందర్భంగా దత్తత ీసుకోవడం అన్న కాన్సెప్ట్ మీద కథల పోటీ నిర్వహి న్నాం మేడమ్. మీరూ ఒకటి పంపండి'' అని చెప్ారు.

ఆరో జు ఎడిటర్‌తో ''అలాగే'' అని చెప్పాను కానీ ఇ ్పుడు ఆ అంశం మీద రాయాలని కూర్చుం ే ఎందుకో కలం ముందుకు కదలటం లేదు.

''న ంబర్ 14 నుండి ఇరవై వరకూ అడాప్షన్ వీక్‌గా పా ిస్తారు కావ్యా. ఆ సందర్భంగా కథ రాయ మని ఎడి ర్‌గారు అడిగారు'' చెప్పాను.

కా వ్య ెసలు స్వల్పంగా ముడుచుకోవడం నేను చూసాను దత్తత తీసుకున్న తల్లిగా నా సంసిద్ధత కంటే ఆ 'అంశం' మీద రాస్తున్న కథ కాబట్టి, దానికి కా ్య సమ్మతి కూడా ముఖ్యం అని అన్పి స్తోంది నా ు.

ఆ ప ాదాన్ని మనసులోని సున్నిత భావాలకు విలువని ్డం సబబని తోస్తోంది.

''రా ునా?'' అడిగాను, కావ్య తలమీద చేయి వేసి.

ముఖా నికున్న కళ్ళజోడు సరిచేసుకొని ''రాయి ుమ్మీ'' అంది కావ్య.

పన్నెం ేళ్ళ క్రితం కావ్య ఈ ఇంట్లోకి మొట్ట మొదటిసా ిగా రావడం కళ్ళ ముందు మెదిలింది నాకు.

★★★

దత్తత ీసుకోవడానికి బిడ్డ కావాలని అడాప్షన్ ఏజెన్సీకి ఒక అప్లికేషన్ పెట్టాం నేనూ నా భర్త. 'కొన్నాళ్లు ఆగి వుండాలి' అని చెప్పారు. ఎన్నాళ్ళని ఖచ్చితంగా చెప్పలేదు. అక్కడ్నుండి వచ్చేశాం.

డాక్టర్లు వివిధ రకాల పరీక్షలు గట్రా చేసి మాకు పిల్లలు పుట్టే అవకాశాల్లేవని తేల్చేశాక దాని గురించ మధనపడుతూ కూర్చోక దత్తత తీసుకోవాలని వెంటనే నిర్ణయించేసుకున్నాం.

ఒకరోజు ఉదయాన్నే ఫోన్ వచ్చింది. అది మేం అప్లికేషన్ ఇచ్చొచ్చిన అడాప్షన్ ఏజెన్సీ నుండని అర్థ మవగానే కాళ్ళూ చేతులూ ఆడలేదు నాకు.

''వచ్చి బిడ్డను తీసుకెళ్ళండి'' చెప్పారు వాళ్ళు.

'నవమాసాలు మోయడం' అనేది నా విష యంలో జరగడం లేదు. బిడ్డను మోసే 'ఆ తొమ్మిది నెలల' కాలం అన్నది ఆడదానికి, తన జీవి తంలో సంభవించబోయే అతి ప్రధానమైన ఒక 'మార్పు'కి సంసిద్ధమై ఉండేందుకు లభించే ఓ అవ కాశం! మాతృత్వం అనే మార్పది! నా విషయంలో అలాకాదు. ఒక్కరోజు నోటీస్ కూడా లేకుండా 'తల్లితనంలోకి' అడుగుపెట్టబోవడం.

నేనూ, మావారూ కొద్దిసేపు ఏం చేయాలో తెలీనట్టు అయిపోయాం. ఆ రోజు చేద్దాం అను కున్న పన్లన్నీ వాయిదా వేసేయాలి. కొన్ని ఎంగేజ్ మెంట్స్ కాన్సిల్ చేయడమో, వదిలేసేయడమో చేయాలి. సంసిద్ధంగా లేకపోవడం అన్నది ఎంతగా ఫీలయ్యామంటే అడాప్షన్ ఏజెన్సీకి ఫోన్ చేసి ''రెండురోజుల పాటు బిడ్డను మీరే చూసు కోండి'' అని చెప్పాం.

వెంటనే బజారుకెళ్ళి డయాపర్లూ, పాల సీసాలు, బెడ్డింగ్ షీట్లూ కొనుక్కొచ్చాం. రెండ్రో జుల తర్వాత, చట్టపరమైన డాక్యుమెంట్లూ, అవీ పూర్తిచేసి, మా పాపను ఇంటికి తీసుకువచ్చాం. పిల్లల్ని దత్తత తీసుకోవడం అనేది సామాజికపర మైన విషయం అన్న నిజాన్ని బిడ్డను తీసుకొచ్చిన మొదటిరోజునే గ్రహించాను నేను.


ఎందుకంటే-

స్నేహితులూ, బంధువులూ... అందరూ ఇంటికొచ్చి ఏదో ఒక అభిప్రాయాన్ని ధారాళంగా వెలిబుచ్చేసి వెళ్ళేవారు. అందులో బిడ్డను కనలేకపో యిన నా గొడ్రాలితనం పట్ల జాలో, చిన్నచూపో కనిపించేవి నాకు.

పిల్లలకు సంబంధించిన విషయాల్లో ఏదైనా సాయమో, సలహానో కావాలా అంటూ ఉదారతను ప్రదర్శించేవాళ్ళు. 'సహజసిద్ధంగా బయోలాజికల్ విధానంలో తల్లివి కాలేకపోయావ్ నువ్వు. అందుకే మా సాయం నీకవసరం' అన్న ధోరణి! చిత్రమైన సుపీరియారిటీ ఫీలింగ్!

కావ్యను అడాప్షన్ హోం నుంచి తీసుకురావడా నికి ముందు భయంవేసేది నాకు. నాకు పుట్టని బిడ్డకు తల్లిగా మారగలనా, ఆ బిడ్డపట్ల నిజమైన తల్లి చూపించేంత ప్రేమను చూపించగలనా అని!

కానీ, రోజులు గడిచేకొద్దీ కావ్య కొంచెం కొంచెం పెరిగి పెద్దదవుతున్న కొద్దీ, నా భయం అర్థం లేనిదని తేలిపోయింది. అంతేకాదు చాలా స్పష్టంగా రెండు విషయాలు అవగతమయ్యాయి.




ఒకటి- తల్లితండ్రుల్లో ఆ 'పేరెంటల్ లవ్' అనేది పుట్టడమన్నది, 'పేగు పంచుకోవడం', 'రక్తం పంచుకోవడం' లాంటి బయోలాజికల్ కనెక్షన్స్ మీద ఆధారపడాలన్న రూలేం లేదసలు!

రెండు- తనువులోంచి 'తె' పుట్టుకురావడంలో కంటే, బిడ్డ పసితనంలో ఉన్నప్పటి ప్రతి దశనూ కళ్ళారా చూస్తూ ఆ ముచ్చటననుభవిస్తూ, అపురూపంగా పెంచుకోవడం లోంచి పుట్టే ప్రేమ ఉన్నతమైంది!

వారపత్రిక వాళ్ళు కథ పంపమన్నప్పుడు నా సొంత అనుభవాల్నీ, నా సొంత ఫీలింగ్స్‌నీ ఆధారంగా చేసుకుని కథను అల్లాలనుకుని మొదలు పెట్టానుగానీ, కావ్య ఆ కథ చదివి అందులో నేను వెలిబుచ్చే అభిప్రాయాలకి, ఎక్కడ ఫీలవుతుందో, దాని మనసెక్కడ గాయపడుతుందో అనే ఇన్హిబిషన్, నన్నడుగడుగునా అడ్డుకుంటోంది!

★★★

ఆరోజు తారీఖు నవంబర్, 1౪.

డాబామీద వడియాలు పెడుతున్నాను ఎండలో.

''మమ్మీ! మమ్మీ!'' అంటూ మెట్లెక్కి నా దగ్గరకు పరిగెత్తుకుంటూ వచ్చింది కావ్య.

''ఏంటి? మెల్లగా రా పడతావ్!'' అది చాలా వేగంగా పరిగెత్తుతూ వస్తుంటే చెప్పాను.

''పోస్ట్‌మేన్ ఇచ్చి వెళ్ళాడు మమ్మీ'' అంటూ ఏదో కవరు చూపించింది.

''ఎక్కడ్నుంచి? తెరువ్!'' అన్నాను వడియాల హడావుడిలోనే వుండి.

''పున్నమి వారపత్రిక వాళ్ళ దగ్గర్నుండి మమ్మీ'' అంది కావ్య. ఆ కవరులో ఆ వారం సంచిక ఉంది. నా నుదురు ముడుచుకుంది. ఆ పత్రిక ఎడిటర్ ప్రత్యేకించి ఫోన్ చేసి అడిగినా నేనా కథ రాయలేకపోయాను. పత్రిక కాపీ నాకెందుకొచ్చింది?

ఇంతలో-

కావ్య ఆ పత్రిక పేజీలు యథాలాపంగా తిప్పుతూ ఒక పేజీ దగ్గర ఆగింది. నేను తిరిగి వడియాలు పెట్టడంలో లీనమయ్యాను.

''మమ్మీ'' అంటూ పిలుస్తూ నా దగ్గరకు వచ్చింది కావ్య.

''ఏంటమ్మా?''

వారపత్రికలోని ఆ పేజీని నా ముఖానికి దగ్గరగా తీసుకొచ్చి చూపించింది.

'అమ్మఒడి' అనే కథ అచ్చై వుంది ఆ పేజీలో.

'అడాప్షన్ వీక్(దత్తత వారోత్సవాల) సందర్భంగా నిర్వహించిన పోటీలో ప్రథమ బహుమతి పొందిన కథ!' అన్న క్యాప్షన్ కూడా వుంది.

నాలో ఏదో అనుమానం బలపడ్తూంటే రచయిత పేరు చూసాను. రక్తంలో ఏదో ఆనందం ఫౌంటెన్‌లా చిందిన ఫీలింగ్! శరీరపు జీవకణాల్లో పులకరింత. ఒక అద్భుతమైన థ్రిల్! ఒక మధురమైన ఆశ్చర్యం.

'కావ్య' అని వుంది రచయిత పేరు.

తనువంతా గగుర్పొడిచినట్టు ఆనందానుభూతి!

''ను... వ్... నువ్ రాసావామ్మా?'' సంభ్రమాశ్చర్యాలతో పెదవులు వణికాయి నాకు.

చిరునవ్వుతో తలూపింది కావ్య.

గబగబా లేచి వెళ్ళి చేతులు కడుక్కుని డాబామీద ఓ మూల కూర్చుని ఆ కథ చదివేశాను. చదవడం పూర్తవగానే జలజలమంటూ నా చెంపల మీదకి కన్నీళ్ళు రాలిపోయాయి.

ఒక చిన్న పాప స్వగతంలా రాసిందా కథని. దత్తత తీసుకోబడిన ఒక పాప మనసులోని భావాల్ని, హృదయాన్ని కదిలించే రీతిలో రాసింది!

''ఇది... ఇదీ నిజంగా నువ్వే రాసావా కావ్యా?'' నమ్మలేనట్లుగా అడిగాను. ఓ ప్రక్క ఆ 'అమ్మఒడి' నాలో రేకెత్తించిన భావోద్వేగమింకా చల్లారలేదు.

''అవును మమ్మీ, నేనే రాసాను. పత్రికకి పంపేముందే నీకు చూపించాలనుకున్నానుగానీ, నువ్వేమో పెద్ద రైటర్‌వి. నేను రాసింది చూసి నవ్వుతావేమోనని భయపడ్డాను. ఎలా వుంది?''

ఒక్క ఉదుటున దాన్ని నా దగ్గరకు తీసుకుని గట్టిగా గుండెలకి హత్తుకున్నాను. ''చాలా బాగా రాశావమ్మా'' అన్నాను.

అది ఎవరికో పుట్టింది కాదు. నా పేగు తెంచుకుని పుట్టిన బిడ్డే అనిపించింది నాకు ఆ క్షణంలో.

పది నెలలు మోసి రక్తం పంచి ఇవ్వడం ద్వారా మాత్రమే పేగుతీపి అంటే ఏంటో తెలుస్తుందన్నది సరికాదు అని నేను నమ్మిన భావన మరింతగా బలపడింది నాలో...

**గుమ్మడి రవీంద్రనాథ్**

నా కూతురి బుగ్గల్ని ముద్దుల్తో ముంచేస్తూ -''నిజంగా చాలా బాగుంది నాన్నా'' అన్నాను.

★★★

''మీ మమ్మీకేదైనా మంచి గిఫ్ట్ కొనివ్వు'' డైనింగ్ టేబిల్ దగ్గర ముగ్గురం భోజనం చేస్తుండగా చెప్పారాయన కావ్యతో.

''మన కావ్య కథ రాసిందండీ'' అని నేను చెప్పగానే ఎంతో ఆశ్చర్యపోయారు. 'అమ్మ బుద్ధులెక్కడికి పోతాయ్' అని నాతో చెప్పి కావ్యని ''వెరీగుడ్‌రా నాన్నా'' అంటూ అభినందించారు. ''అన్నీ నీ పోలికలే వచ్చాయ్ దానికి'' అన్నారు మళ్ళీ.

మీ మమ్మీకి గిఫ్ట్ కొనివ్వమని చెప్పిన తండ్రి వంక ఒకసారి చూసి ఏమీ మాట్లాడకుండానే ప్లేట్లో అన్నం కలుపుతోంది.

''వొద్దండీ. దాని పేరుతనే ఫిక్స్‌డ్ డిపాజిట్ చేద్దాం'' అన్నాన్నేను శ్రీవారి ప్లేట్లో పెరుగు వడ్డిస్తూ.

కావ్య రాసిన 'అమ్మఒడి'కి ఐదు వేల రూపాయలొచ్చాయి ఆరోజు. ఆ మొత్తాన్ని ఎలా ఖర్చుపెట్టాలా అన్నదాని మీద ఆ చర్చ

''లేకుంటే ఒక పనిచెయ్, దాని అచీవ్‌మెంట్‌కి గుర్తుగా ఏదైనా గోల్డ్‌చైన్ తీసుకో. తన మొట్ట మొదటి కథకొచ్చిన డబ్బుతో కొన్న వస్తువుగా ఎప్పుడూ గుర్తుంటుంది అందరికీ. ఏమంటావ్?'' శ్రీవారి సూచన.

అప్పుడు కూడా కావ్య ఏమీ స్పందించలేదు. దాని మౌనం నాకాశ్చర్యం కలిగించింది. అలా ఏవేవో మాట్లాడుకుంటున్నా నాకూ ఆయనకూ అప్పుడు తెలీలేదు- కావ్య మనసులో ఏ ఆలోచనుందన్నది!

★★★

నగరంలోని ప్రధాన సెంటర్లో వున్న 'కిడ్స్‌వరల్డ్' అన్న షాపులోకి వెళ్ళాం.

స్టఫ్‌టాయ్స్ ఏరి ఏరి కొన్నది కావ్య. వాటన్నిటినీ కార్లో పెట్టుకుని బయల్దేరాం. దార్లో ఒకచోట బేకరీ కనిపించగానే ''డాడీ, డాడీ ఆపు'' అని అరిచింది కావ్య. ఆయన కారుని రోడ్‌కి ఓ ప్రక్కగా ఆపారు.

''ఎందుకు?'' అడిగాను.

''వన్ మినిట్...'' అని చెప్పి కారు దిగింది కావ్య. బేకరీలోకి వెళ్ళి కేక్ ముక్కలూ, లిటిల్ హార్ట్స్ బిస్కెట్లూ ప్యాక్ చేయించుకుని డబ్బు చెల్లించి, తిరిగి కార్లోకి వచ్చి కూర్చొంది. డోర్ మూసి, ''పోనీయ్ డాడీ'' అంది.

కార్లో వుంచిన ఆ బొమ్మలవంకా, బేకరీ నుంచి తెచ్చిన లిటిల్ హార్ట్స్ వంకా చూస్తూ ఉండిపోయింది కావ్య.

కారు వేగం అందుకొంది.

★★★

చిన్న పెంకుటిల్లు ముందర మా కారు ఆగింది. మేం ముగ్గురమూ కార్లోంచి దిగాం.

అక్కడ, క్లాస్‌రూమ్‌లా వున్న ఒక గదిలో ఇరవై మంది చిన్న పిల్లలున్నారు. ఆ పిల్లలకు కేర్ టేకర్‌గా ఉంటోన్న నలభై ఏళ్ళ ఓ స్త్రీ మాకెదురు వచ్చింది. ''రండమ్మా'' అంది నన్ను చూసి నవ్వి. మూడు నుండి 12 ఏళ్ళలోపు పిల్లలు వాళ్ళందరూ.

మా ముగ్గురి వంక ఉత్సుకతతో చూస్తున్నారు వాళ్ళు. ఆ పసిముఖాల్లో జాలీ, దైన్యం, లేతదనం, అమాయకత్వం!

తనవెంట తెచ్చిన ఆ స్టఫ్‌టాయ్స్‌నీ, కేక్స్‌నీ, లిటిల్ హార్ట్స్‌నీ, ఆ పిల్లలందరికీ తనే స్వయంగా పంచి ఇచ్చింది కావ్య. అలా ఆ పిల్లలందరికీ వాటినందిస్తూంటే దాని ముఖంలో ఏదో గొప్ప సంతోషం, ఇంకేదో సంతృప్తి నాక్కనిపించాయి. నేనూ ఆయనా ఓ ప్రక్కగా నిలబడి మౌనంగా చూస్తున్నాం.

'అమ్మఒడి' కథకొచ్చిన బహుమతి మొత్తంలో, వాటిని కొనగా మిగిలిన వెయ్యి రూపాయల్ని కూడా అక్కడి కేర్‌టేకర్‌కి డొనేషన్‌గా ఇచ్చేసింది కావ్య.

అక్కడున్న ఆ ఇరవైమంది పిల్లలూ, హెచ్.ఐ.వి పాజిటివ్ అని నిర్ధారించబడిన అనాథలు. ఒక స్వచ్ఛంద సంస్థ 'ఆశ్రయ్' అన్న పేరుతో దాన్ని నిర్వహిస్తోంది. ఏదో పేపర్లో చదివిందట కావ్య.

మామూలు అనాధ శరణాలయాల్లోని పిల్లల్ని ఎవరో ఒకరు ఎప్పుడో ఒకప్పుడు దత్తత తీసుకుంటారనే ఆశైనా ఉంటుంది. కానీ ఈ పిల్లల విషయం వేరు. తల్లిదండ్రులు చేసిన తప్పిదంతోనో లేక వేరే ఇతర కారణాలతోనో పుట్టుకతోనే ఎయిడ్స్ వ్యాధిగ్రస్తులుగానే పుట్టిన వాళ్ళు!

వీళ్ళను దత్తత తీసుకునేందుకు ఎవరూ ముందుకు రారు. అంతదాకా ఎందుకు, ఎంత ముద్దుగా కనిపించినా, బుగ్గలాగి ముద్దుపెట్టుకునేందుకు కూడా సాహసించరెవ్వరూ!

ఈ విషయాలన్నీ కావ్య నాతో చెప్పి ''ఆ బహుమతి మొత్తాన్ని ఆశ్రయ్‌లోని ఆ అనాథ పిల్లలకోసం ఖర్చుపెడదాం మమ్మీ!'' అని చెప్పినప్పుడు, ఆ లేత మనసులోని మానవీయతకు కదలిపోయాను.

ఆ ఆశ్రయ్ నుండి తిరిగి వెనక్కు కారువైపు వస్తూన్నప్పుడు, కావ్య ఇచ్చిన లిటిల్ హార్ట్స్ తింటూ 'టాటా' చెప్తున్నారు ఆ అనాథలు! ఆ పిల్లల వంకే చూస్తూ బదులుగా చేయి ఊపుతోంది కావ్య!

కారు కదలి వెళ్తున్నప్పుడు కూడా కావ్య కిటికీలోంచి తల కొద్దిగా బయటకు పెట్టి, ఆ పిల్లలకు టాటా చెప్తూనే ఉంది.

నా కూతురు కళ్ళల్లో, ఆ పిల్లల కోసం ఇంకా ఏదైనా చేయాలన్న తపన నాకు చాలా స్పష్టంగా కనిపిస్తోంది! ఆ 'లిటిల్ హార్ట్స్'లో మానవతా భావన ఎంత గొప్పగా పరిమళిస్తోందో అనుకొంటుంటేనే నా కళ్ళల్లోకి తడి ఊరింది!

✪

## ట్రైబల్ వుమన్‌గా సౌందర్య

సౌత్ ఇండియా నంబర్ వన్ హీరోయిన్ సౌందర్య 'ద్వీప' అనే సినిమాలో నటిస్తోంది. డైరెక్టర్ ఎవరో తెల్సా? గిరీష్ కాసరవల్లి. సౌందర్య బ్రదర్ అమర్ మరియు హెచ్.ఎన్.మారుతీ ఈ సినిమాని ప్రొడ్యూస్ చేస్తున్నారు.

ఈ సినిమాలో నాది ట్రైబల్ వుమన్ క్యారెక్టర్. డైరెక్టర్ గిరీష్ కాసరవల్లిగారి డైరెక్షన్‌లో నటించాలని నాకెప్పటి నుంచో కోరిక. పైగా గ్లామర్ రోల్స్ వేసి వేసి నాకు విసుగొచ్చింది. జస్ట్ ఫర్ చేంజ్‌గా వుండడమే కాదు, గ్యారంటీగా అవార్డు కూడా వస్తుందని గొప్పింది. ఆ క్యారెక్టర్‌కు. సాగర్, జోగ్‌ఫాల్స్ వద్ద షూటింగ్ చాలా బావుంది. శరావతీ రివర్ దగ్గర వేసిన సెట్స్ నాకెంతో నచ్చాయి- అని శలవిస్తోంది సౌందర్య. ఏది ఏమైనా ఓ మంచి క్యారెక్టర్ చేసానన్న తృప్తి ఆమెకు తప్పక లభిస్తుందిలెండి. ఆపై సంగతులు ప్రేక్షకులే శలవీయాలి!

-రాధ

